# మోత్కులగూడలో బీటీ రోడ్డు, అండర్ డ్రైనేజ్ సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్








పాల్గొన్న మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 15

పల్లెలను పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో మొత్తం రూ.7.71 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.5.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులు, అండర్ డ్రైనేజ్‌కు రూ.5.50 లక్షలు, మోత్కులగూడ--కేసారం మధ్య రూ.1.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారి పనులను ప్రారంభించారు. అలాగేఫరూక్‌నగర్--ఈదులపల్లి మార్గంలో రూ.5.60 కోట్లతో ఎంఎంఆర్ గ్రాంట్స్ ద్వారా బీటీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పల్లె తన సొంత ఊరేనని, ప్రజలకు పారదర్శక పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పదేళ్లలో గ్రామాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పుడు ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చక్రధర్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, సర్పంచ్ జట్ట లావణ్య రమేష్, సర్పంచులు కొమ్ము కృష్ణ, బుగ్గ సాలయ్య, గొర్లపల్లి అశోక్, మంకాల శ్రీశైలం, మాజీ సర్పంచ్ స్వామి, చంద్రపాల్ రెడ్డి, నరసింహులు గౌడ్, జట్టరాజు, పసుల బుచ్చయ్య, ధరూర్ సతీష్ పటేల్, అన్వర్ పాషా, గుండాల వేణు, చంద్రశేఖర్ గౌడ్, గునుగుర్తి నవీన్ గౌడ్, సీతారాం, మాణిక్యం, ప్రభు, చిందం నర్సింలు, పిట్టల రాములు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం ఘనంగా నిర్వహించిన పీఎంసీ జడ్పీహెచ్ఎస్ కొత్తూరు



అభినందించిన ప్రధానోపాధ్యాయులు అంగూర్ నాయక్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 15

ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని బుధవారం పీఎంసీ జడ్పీహెచ్ఎస్ కొత్తూరు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఉపాధి, స్వయం ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. అంగూర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో స్కిల్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా అప్పారెల్, ఆటోమోటివ్ విభాగాలకు ఒకేషనల్ టీచర్లు సరిత, లలితలను నియమించి విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలను బోధిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.పదో తరగతి విద్యార్థి విశాల్ మాట్లాడుతూ, ఆటోమోటివ్ విభాగంలో లలిత బోధనతో వాహనాలపై ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్నామని, ఈ శిక్షణ తమ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపాడు.పదో తరగతి విద్యార్థిని బి. కీర్తన మాట్లాడుతూ, అప్పారెల్ విభాగంలో సరిత బోధనతో కుట్టు మిషన్ వినియోగం, దుస్తుల తయారీ నేర్చుకున్నామని, ఇప్పుడు ఇంట్లో అవసరమైన దుస్తులను తామేకుట్టుకోగలుగుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పింది.విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను స్వావలంబన దిశగా తీర్చిదిద్దుతున్న పీఎంసీ జడ్పీహెచ్ఎస్ కొత్తూరు చర్యలు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.



విశాల్ 10వ తరగతి చదువుతున్నాను మా పాఠశాలలో ఆటోమోటివ్ ను లలిత మాకు చాలా చక్కగా నేర్పించడం జరుగుతున్నది. ఇది మాకు భవిష్యత్తులో చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.



నా పేరు బి కీర్తన 10వ తరగతి చదువుతున్నాను. మా తరగతి వారు కుట్టు మిషన్ ను సరిత చాలా బాగా నేర్పించడం జరిగింది. మేము మా అవసరాలకు మా ఇంట్లో కావలసిన బట్టలను మేమే కుట్టుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.

# మియాపూర్‌లో మాతృశ్రీ డీఏవీలో రక్తదాన శిబిరం



18న నిర్వహణ..తల్లిదండ్రులు, స్వచ్ఛంద సేవకులకు ఆహ్వానం

తెలుగుజ్యోతి, మియాపూర్ జులై 14:




మియాపూర్‌లోని మాతృశ్రీనగర్ కాలనీలో ఉన్న మాతృశ్రీ డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో ఈ నెల 18న రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. అభ్యుదయ రోటరీ క్లబ్ సహకారంతో, ఆర్య యువ సమాజ్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాఠశాల ఆవరణలో ఈ శిబిరం జరగనుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. ఆనందవల్లి మాట్లాడుతూ, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం చేయడానికి లేదా స్వచ్ఛంద సేవకులుగా సేవలందించేందుకు ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు తమ వార్డు తరగతి ఉపాధ్యాయులకు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే ఈ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రేమ్ నగర్ బి బ్లాక్ సమస్యలను పరిశీలించిన రవి కుమార్ యాదవ్ ..




డ్రైనేజ్ సమస్య వలన బోర్లోకి మురుగు నీరు 100 కుటుంబాల ఆవేదన..

తెలుగుజ్యోతి, కొండాపూర్ జులై 15:

కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీస్ పెట్ ప్రేమ్ నగర్ బి ,బ్లాకులో డ్రైనేజ్ సమస్య వల్ల దుర్గంధవాసనతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులను కలసిన శేరిలింగంపల్లి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలోకి కాంట్రాక్టర్లు డ్రైనేజీ లైన్లు కలిపేటప్పుడు వారి తప్పిదము వల్ల పై బస్తీ లో నుండి వచ్చే డ్రైనేజీ లైన్ ని రైల్వే ట్రాక్ ఖాళీ స్థలంలోకి పంపడం జరిగింది. డ్రైనేజ్ వాటర్ రావడం వలన నాలుగు నుండి ఐదు ఫీట్లు నీరు నిలిచి ఉండడం వలన బోర్ల నుండి డ్రైనేజ్ నీరు రావడం జరుగుతుంది. అందువలన కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విపరీతమైన దోమలు ఏర్పడి పిల్లలు విష జ్వరాల పాలవుతున్నారు.. ఈదుగ నుండి వర్షం వచ్చినా రాకున్నా 100 కుటుంబాలు ఇబ్బంది పడేలాగా ప్రతిరోజు రోడ్డుపై డ్రైనేజీ పొంగిపొర్లుతున్నాయి. కాలనీవాసులు ప్రజావాణిలో, స్థానిక ఎమ్మెల్యే , కార్పొరేటర్. జిహెచ్ఎంసి ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్ వచ్చి చూసినప్పటికీ పనులు జరగలేదని పట్టించుకోవట్లేదని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని రవికుమార్ యాదవ్ అన్నారు. త్వరలోనే మీ సమస్య పరిష్కరించే విధంగా నేను బాధ్యత తీసుకుంటానని రవికుమార్ యాదవ్ స్థానిక ప్రజలకు ధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు. రామిరెడ్డి. శంకర్. సన్నీ గౌడ్. మల్లేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ ఫౌండర్ దుబ్బాక దయాకర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 15

నిజాంపేట సర్కిల్ ప్రగతినగర్ 276 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) ప్రగతినగర్ వ్యవస్థాపకులు దుబ్బాక దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి)కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ లో ఉన్న సమస్యలు స్థితిగతులపై చర్చించారు. ప్రగతినగర్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి - గణేష్ ముదిరాజ్ ..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 15:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందశీగా పాల్గొని తమ ఓటు నమోదు చేసుకోవాలని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్‌పేట్‌లో “సర్ హెల్ప్ సెంటర్ ను ప్రారంబించి ప్రజలకు మరింత చేరువగా ఉండే లక్ష్యంతో ఈ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇక్కడ బూత్ లెవెల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్ ఐడీకి సంబంధించిన సేవలు, పేరు నమోదు, సవరణలు, చిరునామా మార్పు, ఇతర ఎన్నికల సేవలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించబడుతుందనీ, అధికారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, జె.శ్రీను, దయానంద్, ముదిరాజ్,, రాము, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్లలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై బీఆర్ఎస్ సమీక్ష సమావేశం









**మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**
**అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పనిచేయాలని పిలుపు**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూలై 15:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్లలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బూత్ స్థాయి ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమం పురోగతిపై చర్చించారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోద య్యేలా ప్రతి బూత్ స్థాయి ప్రతినిధి అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అన్నారు. ఒక్క అర్హులైన ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నవతా రెడ్డి, విజయ్ రెడ్డి, నరేందర్ యాదవ్తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ డీ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.





**చర్ల గోపులారం గ్రామపంచాయతీ కార్యవర్గం, మండల నాయకులు, గ్రామ ప్రజలు డాక్టర్ ప్రేమానందం సన్మానించారు.**

తెలుగు జ్యోతి న్యూస్ జూలై 15 సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గ కొండాపూర్ మండల పరిధిలోని చర్ల గోపులారం గ్రామంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ను ఆహ్వానించి, గ్రామ పంచాయతీ కార్యవర్గం, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, సమావేశం నిర్వహించి ఈ మధ్యనే ద గ్రేట్ అవార్డు తీసుకున్న చర్ల గోపులారం గ్రామ వాస్తవ్యులు, డాక్టర్ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు రావాలని కోరినారు. నాకోసం సమావేశం ఏర్పాటు చేసి నాకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు, వారితో వచ్చిన నాయకులు కాసాలా బుచ్చిరెడ్డి సి డి సి చైర్మన్, మల్లా గౌడ్ ఏఎంసీ మాజీ చైర్మన్, ఏం విటల్ కొండాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మండల కార్యదర్శి, కే శ్రీధర్ రెడ్డి మండల మాజీ పార్టీ అధ్యక్షులు, సిరిగిరి కృష్ణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులుగ్రామ సర్పంచి జి మహేశ్వరి సతీష్, జి పున్నెమ్మ రాములు యాదవ్ ఉప సర్పంచ్, మరియు పంచాయతీ సభ్యులు, గ్రామ యువకులు ప్రజలు స్నేహితులు, ఈ సమావేశంలో పాల్గొని నాకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసినారు డాక్టర్ డి ప్రేమానందం.

# నూతన దంపతులు శ్రీమతి లక్ష్మి మౌళి గౌడ్ లకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

తెలుగు జ్యోతి న్యూస్ 15 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.




సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గశీ కొండాపూర్ మండలం లోని చర్ల గోపులారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకులు ధర్మసాగరం లక్ష్మిబి మౌలి గౌడ్ ల వివాహం ఈమధ్య జరిగింది. ఆ సమయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అనివార్య కారణాలవల్ల అందుబాటులో లేనందువలన ఈరోజు వారి సొంత స్వగ్రామం చెర్లగోపులారం గ్రామానికి వెళ్లిన సందర్భంగా, వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలతో సన్మానించినారు. చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నూతన దంపతులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆనందంగా జీవించాలని, వారి దాంపత్య జీవితం సంతోషంగా జరగాలని కోరినారు. వారితోపాటు బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కాసాల బుచ్చిరెడ్డి సి డి సి మాజీ చైర్మన్, రాష్ట్ర నాయకులు డాక్టర్ డీ ప్రేమానందం, చింతకుంట మల్ల గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్, ఎం విటల్ కొండాపూర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, కే శ్రీధర్ రెడ్డి కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు, సిరిగిరి కృష్ణమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ పి ప్రకాష్, కొత్త గాడి నరేందర్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ ,బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు జి నవీన్ పంచాయతీ సభ్యులు, హరిదాస్పూర్ సర్పంచ్ చందర్, వినోద్ నాయక్ శివన్నగూడ సర్పంచ్ ,మాజీ సర్పంచ్ షఫీ, డాకూరి శేఖర్ బి ఆర్ ఎస్ నాయకులు, ఏం కిష్టయ్య పంచాయతీ సభ్యులు, ధర్మసాగరం సుధారాణి, డి సాయిరాం గౌడ్ దంపతులు, డీ అనిల్ గౌడ్, డీ,అభిలాష్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# చర్ల గోపులారంలో సీసీ రోడ్డు మరియు సిసి డ్రెయిన్ పనులకు భూమి పూజ నిర్వహించి ప్రారంభించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాసాల బుచ్చిరెడ్డి మాజీ సి డి సి చైర్మన్, రాష్ట్ర నాయకులు ప్రేమానందం, సర్పంచ్ జి మహేశ్వరి సతీష్.**

తెలుగు జ్యోతి న్యూస్ 15 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.







సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం పరిధిలోని చర్ల గోపులారం గ్రామంలో( ఎన్ ఆర్ జి ఎఫ్ )నిధులు 8,లక్షల రూపాయలు మంజూరు చేయించిన సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్. ఈరోజు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్థానిక సర్పంచ్ జీ మహేశ్వరి సతీష్ తో కలిసి పనులకు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్, మరియు పంచాయతీ సభ్యులు, గ్రామంలో ఉన్న సమస్యల గురించి ఎమ్మెల్యేదృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ ఫీడర్ ఛానల్ మురికి కాలువ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించాలని, సీసీ రోడ్లకు, మురికి కాలువల నిర్మాణానికి, మంచినీటి పైపుల నిర్మాణానికి, నిధులు మంజూరు చేయించి సమస్యలు పరిష్కరించాలని కోరినారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి మీ గ్రామంలో నెలకొన్న సమస్యల్ని అంచలంచలుగా నెరవేరుస్తానని, సమస్యలు పరిష్కరించడానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. చింతా ప్రభాకర్ గోపులారం గ్రామానికి రావడంతో పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ తో పాటు పంచాయతీ సభ్యులు గ్రామ బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు యువకులు మహిళలు, వారి వాహనాల పైన పూల వర్షం కురిపించి సంతోషంగా ఆహ్వానించారు. తదుపరి సీసీ రోడ్డుకు మురికి కాలం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారికి పూల బోకే ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. వివిధ గ్రామాల నుంచి ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, బి ఆర్ ఎస్ మండల నాయకులు వచ్చినారు. వారిని కూడా శాలువాలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి మాజీ సి డి సి చైర్మన్ , చింతకుంట మల్ల గౌడ్ మాజీ ఏఎంసీ చైర్మన్, రాష్ట్ర నాయకులు డీ ప్రేమానందం,ఏం విట్టల్ మండల పార్టీ అధ్యక్షులు, కే శ్రీధర్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి,సర్పంచ్ జీ మహేశ్వరి సతీష్, ఉప సర్పంచ్ పున్నెమ్మ రాములు యాదవ్, పంచాయతీ సభ్యులు జి చంద్రశేఖర్, జి హేమలత లక్ష్మణ్, అంతాయపల్లి రవీందర్, పి సురేష్, జి నవీన్, పి సుజాత విద్య నందన్, ఏం వీరమని కిష్టయ్య , మండల సర్పంచులు అమరేందర్ రెడ్డి, వినోద్, చందర్, మాజీ సర్పంచ్ షఫీ, తిరిగి కృష్ణమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, కొత్తగాడి నరేందర్ నాయకులు, శేఖర్ సోషల్ మీడియా ఇంచార్జ్, గ్రామ పెద్దలు ,గ్రామ యువకులు, ప్రజలు, డి ప్రకాష్, జి లక్ష్మయ్య, బి శ్రీకాంత్, డి మౌలి గౌడ్, పంచాయతీ సిబ్బంది ఏ కిష్టయ్య, ఎం భాస్కర్, రవీందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యం.. వెంకమ్మగూడలో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 16

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో దోమల నివారణ మందు పిచికారీ చేపట్టారు. గ్రామంలోని వీధులు, కాలనీలు, దోమలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేకంగా మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొర్లపల్లి అశోక్ మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో, డాబాలపై, పాత టైర్లు, కుండలు, డబ్బాలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని చెప్పారు. గ్రామ ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, వ్యక్తిగతంగా కూడా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొల్లపల్లి స్వప్న విజయ్, మాజీ వార్డ్ నెంబర్ కుమ్మరి దేవప్ప, నాయకుడు చేవెళ్ల రాజయ్య, మొగిలిగిద్ద గణేష్ గౌడ్, కుమ్మరి రాజు, వెంకటేష్, కారోబార్ సిద్ధూ, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

